తాగునీటి సమస్య లేకుండా చర్యలు



అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 25 : రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడా కూడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. శివరాత్రి తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పనుల గ్రౌండింగ్ పూర్తి చేయాలన్నారు. అర్హత ఉన్న వారిని జాబితాలో చేర్చాలని, పరిశీలన పూర్తయ్యాక తుది జాబితా విడుదల చేయాలని చెప్పారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మోటార్లు అందుబాటులో ఉంచుకోవాలని, మరమ్మతులుంటే చేయించాలని సూచించారు. అన్ని గ్రామ పంచాయతీల్లో ట్యాంకర్లను అందుబాటులో ఉంచుకోవాలని, గ్రామాల్లో ఉదయం 6గంటల వరకు తాగునీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్, ట్రైనీ కలెక్టర్ గరిమనరుల పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి

- కలెక్టర్ విజయేందిరబోయి

మౌలిక వసతులు, సదుపాయాలపై సమీక్షిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 25 : ఉద్దండాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు పునరావాస కల్పన పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఆర్డీవో నవీన్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి

అలాగే వచ్చే నెల 2వ తేదీ నుంచి ప్రారంభమవుతున్న రంజాన్ మాసంపై సంబంధిత శాఖ అధికారులతో సమన్వయ కమిటీ సమావేశాన్ని మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ మాట్లాడుతూ అధికారులు పూర్తి సమన్వయంతో రంజాన్ మాసానికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మసీదులు, ఈద్గాకు వెళ్లే అప్రోచ్ రోడ్లు మరమ్మతులుంటే వెంటనే చేపట్టాలన్నారు. తెల్ల రేషన్ కార్డుదారులకు అదనపు చక్కెర సరఫరా చేయాలన్నారు. ఆర్డీవో, తాసీల్దార్లు తమ పరిధిలోని మసీదుల్లో ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో ఎస్పీ జానకి, అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో నవీన్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి శంకరాచారి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ అధికారి పార్థసారథి, అధికారులు పాల్గొన్నారు.

విస్తృత అవగాహన కల్పించాలి

- అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

అధికారులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 25 : మాదక ద్రవ్యాల నియంత్రణపై జిల్లావ్యాప్తంగా విద్యాలయాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో మాదక ద్రవ్యాల, సైకోట్రోఫిక్ పదార్థాల నియంత్రణపై నిర్వహించిన జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల్లో మాదక ద్రవ్యాల విని యోగం వల్ల కలిగే దుష్ప్రభావంపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రతి కళాశాలలో ఇప్పటికే యాంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. పోలీసుశాఖ మాదక ద్రవ్యాల రవాణా, విని యోగంపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పాన్‌షాప్‌లపై దృష్టి పెట్టాలని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ రాములు, డీఐఈవో కౌసర్ జహాన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్‌భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో శశికాంత్, ఏఎంవో శ్రీనివాస్, అటవీశాఖ, పోలీసు అధికారులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్పీ జానకి

మూసాపేట పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ జానకి

మూసాపేట, ఫిబ్రవరి 25 : కేసుల పురోగతికి అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ జానకి సూచించారు. మంగళవారం మూసాపేట పోలీస్‌స్టేషన్‌ను ఆమె తనిఖీ చేసి పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా పలు రికార్డులను పరిశీలించి కేసులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ ఫిర్యాదుదారులకు ధైర్యం కల్పిస్తూ నేరస్థులకు తప్పనిసరిగా శిక్షపడేలా కేసు విచారణ చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుస్తుగా పసిగట్టాలని, అందుకు అవసరమైన నెట్‌వర్క్‌ను పెంచుకోవాలని సూచించారు. అనంతరం మూసాపేట నూతన పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి మూసాపేట గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఎస్సీ హాస్టల్ సమీపంలో స్థల పరిశీలన చేశారు. ఎస్పీ వెంట భూత్పూర్ సీఐ రామకృష్ణ, ఎస్సై వేణు, శెట్టి శేఖర్ తదితరులు ఉన్నారు.

ఇద్దరు పిల్లల్ని వదిలి మహిళ అదృశ్యం

నవాబ్‌పేట, ఫిబ్రవరి 25 : ఇద్దరు మగ పిల్లలను వదిలి రాత్రికి రాత్రే ఇంట్లో నుంచి ఓ వివాహిత మహిళ అదృశ్యమైన ఘటన మండలంలోని పోమాల గ్రామంలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకున్నది. ఎస్సై విక్రమ్ కథనం మేరకు పోమాల గ్రామానికి చెందిన వనజను గంగాపురం గ్రామానికి చెందిన బండపల్లి లక్ష్మయ్యకు ఇచ్చి వివాహం జరిగింది. వీరికి ఇద్దరు మగ సంతానం ఉన్నట్లు వివరించారు. కాగా వనజ నాలుగు రోజుల కిందట ఇద్దరు పిల్లలతో తల్లిగారి ఊరైన పోమాలకు వచ్చినట్లు తెలిపారు. సోమవారం రాత్రి అందరూ భోజనం చేసి నిద్రకు ఉపక్రమించిన తర్వాత వనజ తన ఇద్దరు పిల్లలను వదిలి ఇంటి నుంచి వెళ్లిపోగా కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదని ఎస్సై తెలిపారు. గంగాపూర్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల రాజుపై అనుమానం ఉన్నట్లు ఎస్సై తెలిపారు. వనజ తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆర్చరీ పోటీలకు ఎంపికలు

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 25 : సంగారెడ్డి జిల్లాలో మార్చి 2వ తేదీన జరగనున్న రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలో పాల్గొనే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాల, బాలికలకు బుధవారం సాయంత్రం 4 గంటలకు జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఆర్చరీ పోటీలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా సీనియర్ కోచ్ జానేశ్వర్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ విభాగాల్లోని పాల్గొనే క్రీడాకారులు 1 జనవరి 2010, నుంచి 1 జనవరి 2015లోపు జన్మించినవారు అర్హులని ఆయన తెలిపారు.

పంటల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలి

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 25 : జిల్లాలో పంటల నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. పీఎం కిసాన్ కోసం పోర్టల్‌లో నమోదు చేసుకున్న రైతుల వివరాలను వెరిఫై చేయాలన్నారు. ఈ కేవైసీ చేసుకోని రైతులను ఈ కేవైసీ చేసుకు నేలా ప్రోత్సహించాలన్నారు. రైతు భరోసాలో డీబీటీ కేసులను త్వరగా పరిష్కరించి పోర్టల్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఏవో జాన్‌సుధాకర్, ఏడీఏ, ఏవో పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 25 : జడ్చర్ల పట్టణంలోని బీఆర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌గది బాత్‌రూంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు స్థానిక బీఆర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌ఆవరణలోని అద్దెగదిలో నివాసముంటున్న బీహార్ రాష్ట్రానికి చెందిన రషీద్‌ఖాన్(35) మంగళవారం ఓ బాత్‌రూం గదిలో రక్త పుమడుగులో పడి చనిపోయడాన్ని తోటి మిత్రులు గుర్తించారు. సమాచారం అందుకున్న జడ్చర్ల సీఐ కమలాకర్, ఎస్సై మల్లేశ్ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. రక్తపు మడుగులో అనుమానస్పదంగా రషీద్‌ఖాన్ మృతిచెందడంతో మహబూబ్‌నగర్ నుంచి క్లూస్‌టీంను రప్పించి దర్యాప్తు చేశారు. మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు ఘటన స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జడ్చర్ల మార్చురీకి తరలించారు. మృతుడు రషీద్‌ఖాన్ బీహార్ రాష్ట్రంలోని రోహతాస్ జిల్లా రాంపూర్ వాసిగా గుర్తించారు. ఉపాధి కోసం డిసెంబర్‌లో జడ్చర్ల శివారులోని విర్చోకం షెడ్‌లో కూలీ పనికి చేరాడు. అప్పటి నుంచి ముగ్గురు మిత్రులతో కలిసి బీఆర్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లోని ఓ గదిని అద్దెకు తీసుకొని నివాసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కమలాకర్ తెలిపారు.

అధిక చార్జీలు వసూలు చేయొద్దు

నారాయణపేట, ఫిబ్రవరి 25 : జిల్లా కేంద్రంలో ఆటో డ్రైవర్లు ప్యాసింజర్లతో అధిక చార్జీలు వసూలు చేయరాదని, ఒకే రేటుపై డబ్బులు తీసుకోవాలని ఎస్సీ యోగేశ్ గౌతమ్ సూచించారు. మంగళవారం పట్టణంలోని ఎస్సీ కార్యాలయంలో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఆటోలలో పాఠశాల విద్యార్థులను, కూలీలను పరిమితికి మించి ఎక్కించొద్దని పేర్కొన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ తప్పకుండా యూనిఫాం ధరించాలని, రద్దీ ప్రదేశాలలో రోడ్డుపై ఆటలో ఆపి ఇబ్బంది కలిగించరాదని సూచించారు. పట్టణంలోని ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. సరాఫ్ బజార్‌లో వన్‌వే చేయడం జరుగుతుందని, సరాఫ్ బజార్‌లోకి వెళ్లాలంటే పాతబస్టాండ్ మీదుగా వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీవో మేఘాగాంధీ, సీఐ శివ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

భూత్పూర్ : స్వయం పాలనా దినోత్సవంలో మద్దిగట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు

దేవరకద్ర/భూత్పూర్/మూసాపేట/నవాబ్‌పేట/హన్వాడ/ఊట్కూర్/మాగనూర్, ఫిబ్రవరి 25 : మండలంలోని గుడిబండ ప్రాథమిక ఉన్నత పాఠశాల, శ్రీవాణీ శిశుమందిర్ పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోట్టి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. అదేవిధంగా భూత్పూర్ మండలం మద్దిగట్ల యూపీఎస్ పాఠశాలలో, అన్నాసాగర్ గ్రామంలోని విద్యా భారతి పాఠశాలల్లో మంగళవారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. అలాగే అడ్డాకుల మండలంలోని తిమ్మాయిపల్లి పీఎస్ పాఠశాల, మండలం గుడిబండ మండల పరిషత్ పాఠశాలలో మంగళవారం స్వయం పాలనా దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. నవాబ్‌పేట మండలంలోని ఇప్పటూర్ ప్రాథమిక పాఠశాల, మండల కేంద్రంలోని సూర్యతేజ పాఠశాలల్లో మంగళవారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. హన్వాడ మండలం ఇబ్రహింబాద్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనం నిర్వహించారు. ఊట్కూర్ మండలం మొగ్దుం పూల్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. మాగనూర్ మండలం భైరంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో బాల్‌రాం, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు సుశీల, సుధాలక్ష్మి, సురేశ్‌కుమార్, స్వరూప, తిరుపతమ్మ, అఫ్రీన్, పాఠశాల కరస్పండెంట్ వసంత సుధాకర్ రెడ్డి, ఎంఈవో కురుమూర్తి, హెచ్‌ఎం శివకుమార్, ఉపాధ్యాయులు సుకన్య, వసీ, సౌజన్య, బాలచంద్రుడు, ధనలక్ష్మి, మంజుల, సీఆర్‌పీ చెన్నయ్య, హెచ్‌ఎం శ్రీదేవి, సూర్యతేజ కరస్పాండెంట్ సుమిత్రజనార్దన్, ఉపాధ్యాయులు బాల్‌సర్సిం హులు, రాజమణి, జ్యోతి, అనిత పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్నా జిల్లా జడ్జి పాపిరెడ్డి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25 : సైబర్ నేరగాళ్ల దోపిడీతో చాలా మంది నష్టపోతున్నారని జిల్లా జడ్జి పాపిరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఇందిరా, జిల్లా జడ్జి పాపిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో సైబర్ క్రైమ్‌పై కోర్టు సిబ్బందికి న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి కళ్యాణ్ చక్రవర్తి, సైబర్ క్రైమ్ సీఐ శ్రావణ్‌కుమార్, ఐసీఐసీ బ్యాంక్ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ..

నవాబ్‌పేట, ఫిబ్రవరి 25 : మండలంలోని గురుకుంట గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికురాలు బ్యాగరి చెన్నమ్మ(85) కాలిన గాయాలతో దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు బ్యాగరి చెన్నమ్మ ఈనెల 14వ తేదీన వీధులను ఊడ్చి చెత్త తగులబెడుతుండగా ప్రమాదవశాత్తు ఆమెకు నిప్పు అంటుకొని తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతురాలి కుమారుడు ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విధులను సక్రమంగా నిర్వహించాలి

- జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి

భూత్పూర్, ఫిబ్రవరి 25 : అధికారులు విధులను సక్రమంగా నిర్వహించాలని మహబూబ్‌నగర్ జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఆకస్మికంగా పండల పరిషత్ కార్యాలయానికి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. ప్రతిఒక్కరూ సమయపాలన పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకరచారి, సీనియర్ అసిస్టెంట్ రహమాన్, బాలరాజు పాల్గొన్నారు.

తాళం వేసి ఇంట్లో చోరీ

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 25 : పట్టణంలోని శ్రీనివాసకాలనీలోని ఓ తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగుకు వచ్చింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు పట్టణంలోని శ్రీనివాస కాలనీలో నివాసముంటున్న నర్సోజీ ఈనెల 23న బిజినేపల్లి జాతర కోసం ఇంటికి తాళం వేసి కుటుంబస భ్యులతో కలిసి వెళ్లాడు. ఆ తర్వాత సోమవారం రాత్రి ఇంటి యాజమాని తోపాటు కుటుంబస భ్యులు తిరిగి ఇంటికొచ్చి చూసేసరికి ఇంటి తాళం విరగబడి, ఇంట్లో సామాన్లు చిందరవందరగా పడి ఉండటాన్ని గుర్తించారు. విరగబడిన బీరువా తలుపులను గుర్తించి ఇంట్లో దొంగతనం చోటుచేసుకున్నట్లు గుర్తించారు. స్థానిక కౌన్సిలర్ రఘురాం గౌడ్ ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్లూస్‌టీంను రప్పించి వేలిముద్రలను సేకరించారు. బీరువాలో దాచుకున్న దాదాపు 5 తులాల బంగారు అభరణాలు, 10 తులాలు వెండి అభరణాలు, రూ.3లక్షల నగదును దొంగలు ఎత్తుకెళ్లారని బాధితుడు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బాల్య వివాహాలపై అవగాహన

దామరగిద్ద, ఫిబ్రవరి 25 : మండలంలోని మొగల్‌మడ్క గ్రామ పాఠశాలలో మంగళవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నర్సింహులు మాట్లాడుతూ అమ్మాయిలను రక్షిద్దాం, అమ్మాయిలను చదివిద్దాం అనే లక్ష్యంతో ప్రతి బాలిక చదివే విధంగా చూడాలన్నారు. పిల్లల కోసం 1098 టోల్‌ఫ్రీ నెంబర్ పని చేస్తుందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ అనిత, ఉపాధ్యాయులు నవ్యశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో

రాస్తారోకో చేస్తున్న అఖిలపక్ష నాయకులు

మరికల్, ఫిబ్రవరి 25 : మండల కేంద్రంలోని పెద్దచెరువు కట్టపై గుర్తు తెలియని వ్యక్తులు కట్ట మైసమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో మంగళవారం అఖిలపక్ష నాయకులు, హిందూ సంఘాల నాయకులు మరికల్ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి వ్యాపారులు స్వచ్ఛందగా బంద్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చౌరస్తాలో అఖిలపక్ష నాయకులు రాస్తా రోకోచేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మైసమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మరికల్ ఎస్సైకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా
ఓ.ఎస్.నెం.187/2023
ఇరు పార్టీలు:
శ్రీమతి ఎదిరె నాగమ్మ ...వాది
మరియు
సింగపోగు వెంకటయ్య @ చిన్న వెంకటయ్య మరియు ఇతరులు ..ప్రతివాదులు
నోటీసు
1. శ్రీమతి సింగపోగు బాలమ్మ భర్త కీ.శే. నర్సయ్య వయస్సు: 50 సం.లు, వృత్తి: వ్యవసాయము, నివాసము: ఇంటి నెం. 1-18, తిరుమలగిరి గ్రామము, బాలానగర్ మండలము, మహబూబ్‌నగర్ జిల్లా.
2. మహమ్మద్ షాహిద్లిన్ తండ్రి మొహమ్మద్ సామియుద్లిన్, వయస్సు: 54 సం.లు, వృత్తి: వ్యాపారము, నివాసము: ఇంటి నెం.8-1-364/11, జంకీనగర్ కాలనీ, తోలిచౌకి, గోల్కొండ, హైదరాబాద్.
3. శ్రీమతి మామిడి శ్రీవాణి భర్త ఎం. బాల్ రెడ్డి, వయస్సు: 40 సం.లు, వృత్తి: గృహిణి, నివాసము:ఇంటి నెం.1-59, పెంజర్ల గ్రామము, కొత్తూర్ మండలము, రంగారెడ్డి జిల్లా.
ఇందు మూలముగా పై పేర్కొన్న మీకు అనగా దావాలో ప్రతివాదులైన నెం.3వ, 6వ మరియు 7వ అయిన మీకు తెలియజేయడం ఏమనగా, వాదియైన శ్రీమతి ఎదిరె నాగమ్మ భర్త కీ.శే. చెన్నయ్య గారు మీపైన సూట్ ఫర్ పార్టిషన్ మరియు సెపరేట్ పొషిషన్ (భాగ పరిష్కార దావా) మరియు ఇంజంక్షన్ ఉత్తర్వుల కొరకై మీపై మరియు ఇతరులపై ఒక సివిల్ దావా గౌరవనీయ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు జడ్చర్లలో వేయబడినది. అట్టి దావాలో మీరు 3వ, 6వ మరియు 7వ ప్రతివాదులుగా చూపబడినారు. మరియు మీకు చాలాసార్లు గౌరవనీయ కోర్టు వారి ద్వారా సమన్లు/ నోటీసులు పంపించడం జరిగినది. కాని మీరు నోటీసులు/సమన్లు తీసుకోకుండా వుండి వున్నందున ఈ పత్రికా ప్రకటన నోటీసు/సమన్ల ద్వారా మీకు తెలియజేయునున్నది యేమనగా, మీ యొక్క హాజరు కొరకు గౌరవనీయ కోర్టు వారు పై దావాను తేది: 03-03-2025 నాడు వాయిదా వేయడం జరిగినది. కావున మీరుఎక్కడ వున్నా గాని తేది: 03-03-2025 రోజున అనగా సోమవారం రోజున ఉదయం 10:30 గం.లకు పైన పేర్కొన్న గౌరవనీయ కోర్టు జడ్చర్ల గారి ముందు మీరు కాని లేక మీ తరపున న్యాయవాది ద్వారా గాని హాజరు కాగలరని తెలియజేయడమైనది. లేని యెడల మీ యొక్క అబ్జెక్షన్స్ పైన పేర్కొన్న సివిల్ దావా గౌరవనీయ కోర్టువారు విచారణ ప్రకారం తగు విధంగా ఉత్తర్వులు జారీ చేయగలరు. అందుకు మీరు తగు విధంగా బాధ్యులగుదురు. కావున ఈ ప్రకటన నోటీసు ద్వారా తెలియజేయునైనది.
(జడ్జీ ప్రకటన నోటీసు గౌరవనీయ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయబడినది).
తేది: 26-02-2025
వార్ల సర్నముులు, B.A. LLB, వార్ల పాండు కుమార్
న్యాయవాదులు, ఇంటి నెం.7-95/3,
బాలాజీ నగర్, జడ్చర్ల. Cell :9948662057,

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Katika Balamani W/o Katika Chennaiah, aged 33 years, Occ: House hold R/o H.No.1-99, Buddaram Village, Hanwada Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower**, Katika Chennaiah S/o Late Katika Pentaiah, aged 40 years, Occ: Business, R/o H.No.1-99, Buddaram Village, Hanwada Mandal, Mahabubnagar Dist., **- Co Applicant / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house No.1-11A, total extent 571.22 sq.yards, in Sy.No.2/A, Ground floor RCC roof 926.25 Sq.fts., Tin roof 1158.75 Sq.fts., situated within the limits of Buddaram Village, Hanwada Mandal, Mahabubnagar Dist. **bounded by: East:** House of Katika Keshavulu (plot of Vendor), **West:**12 ft. Road, **North:** Land of Vendar, **South:** Plot of K. Chinnappa.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Manduvada Mallesh S/o Madhuvada Anjilaiah, aged 30 years, Occ: Lorry driver, R/o H.No.2-6, SC Colony, Peddadarpally Village, Hanwada Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower**, Smt. Manduvada Kurmamma W/o Manduvada Anjilaiah, aged 60 years, Occ: Agriculture, R/o H.No.2-6, SC Colony, Peddadarpally Village, Hanwada Mandal, Mahabubnagar Dist., **- Co Applicant / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తన